క్లుప్తంగా

సత్కారం



రఘునాథపల్లి: జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండలంలోని నిడిగొండకు చెందిన మాల రాజును ఆదివారం తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. డైరెక్టర్ రాజును గ్రామస్తులు శాలువాలతో సన్మానించి మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలి



బచ్చన్నపేట: మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు గంటకు ఒక బస్సు సౌకర్యం ఉందని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని బచ్చన్నపేట పట్టణ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బస్సులు జగద్గిరిగుట్ట, జేబీఎస్, సికింద్రాబాద్ వరకు వెళ్తున్నాయని, అలాగే తిరుగు ప్రయాణానికి కూడా అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఉప సర్పంచ్ కొండ హరికృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల రహస్య సమావేశం

చిల్పూరు: ఎంపీటీసీల సమస్యలు, రావాల్సిన నిధులు, హక్కులపై పట్టించుకోక పోవడంతో ఆదివారం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, వైస్ ఎంపీపీ భూక్య సరితలపై త్వరలో అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీలుండగా అందులో 9 మంది ఎంపీటీసీలు తాళ్లపల్లి ఉమ(చిన్నపెండ్యాల), మారేపల్లి లలిత (రాజవరం), సాదం నరసింహులు (కృష్ణాజీగూడెం), మారబోయిన అయిలమ్మ(కొండాపూర్-శ్రీపతిపల్లి), భూక్య యాదగిరి(దేశాయితండ), పాశం శిరీష(నష్కల్-వంగాలపల్లి) కంకటి రవీందర్ (ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు (లింగంపల్లి) జీడి ఝాన్సి (పల్లగుట్ట), ఎన్నకూస కుమార్ (వెంకటాద్రిపేట-వెంకటేశ్వరపల్లె) సమావేశమై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

చిల్పూరు: ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తానని ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఆదివారం ఆయన మాట్లాడారు. భక్తులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా తన తండ్రి పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం తల్లి సుభద్రాదేవి ఇచ్చిన రూ. 1.25 లక్షల విరాళంతో బోర్‌ను వేయించామని తెలిపారు. కాగా, సోమవారం ఈ బోర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

ఆత్మీయ సమావేశానికి తరలి రావాలి

పాలకుర్తి: మండలంలోని వావిలాలలో ఈనెల 11న నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశానికి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఆత్మీయ సభకు మంత్రి దయాకర్‌రావు తెలిపారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు మాచర్ల ఎల్లయ్య, వావిలాల గ్రామశాఖ అధ్యక్షుడు శాంతయ్య, సర్పంచ్ గంట పద్మ భాస్కర్, ఉప సర్పంచ్ విజయ రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



జనగామ రూరల్: మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మాల మహానాడు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు గునిగంటి నరేష్ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలు విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. మాల మహానాడు రాష్ట్ర యువత కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మద్దెల కార్తీక్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



లింగాలఘణపురం: నెల్లుట్లలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

తరిగొప్పుల: మండల వ్యాప్తంగా ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు మృత్యువును జయించి పునరుత్థానం అయిన రోజును ఈస్టర్ పండుగగా నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా మత గురువులు, క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

ప్రత్యేక ప్రార్థనలు

దేవరుప్పుల: మానవాళి పాపాలను కడిగేందుకు సిలువపై ప్రాణాలు అర్పించిన ఏసు ప్రపంచ శాంతి కోసం మూడో రోజు పునరుత్థానం పొందడంతో క్రైస్తవ భక్తుల హర్షోల్లాసం ప్రకటించే రోజును ఈస్టర్ పండుగగా నిర్వహించుకుంటారని ఫాదర్ జాన్‌ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలయేసు హైస్కూల్, కడవెండి, నీర్మాల, రామచంద్రాపురం, సింగరాజుపల్లి, ధారావత్‌తండా,మధాపురం , ధర్మాపురం, కామారెడ్డిగూడెం తదితర గ్రామాల్లోని చర్చిల్లో మతగురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా మార్చి 21 తర్వాత పౌర్ణమి పూర్తయిన వెంటనే వచ్చే తొలి ఆదివారం పవిత్రదినంగా భక్తులు కొలుస్తారన్నారు. బ్రదర్ జేసురాజు, మతగురువులు ఆనంద్, ఫ్రాంచీస్, విజయ్‌కుమార్‌రెడ్డి, జాన్‌పాల్, లింగారావు, భద్రుపాల్, బర్నాస్, శ్రీను, సునీతతోపాటు తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పుల: బాలయేసు హైస్కూల్‌లో ఈస్టర్ ప్రార్థన చేస్తున్న ఫాదర్ జాన్‌ఫ్రాన్సిస్

నెల్లుట్ల చర్చిలో..

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల జెరొసి మెమోరియల్ బాప్టిస్టు చర్చి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ ఆరాధన నిర్వహించారు. యేసు క్రీస్తు పునరుత్థానం ఈస్టర్ వేడుకల్లో పాస్టర్ ఎ.ప్రవీణ్‌కుమార్, అధ్యక్షుడు జగ్గం ఆనంద్, కార్యదర్శి నల్ల రాహుల్, కోశాధికారి కొండ్ర ప్రవీణ్, డేవిడ్, అశోక్, లాజర్, సీమోన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

‘పేదల పక్షాన పోరాడుతా..’

తరిగొప్పుల: పేదల పక్షాన అండగా నిలబడతానని, వారి కోసం న్యాయస్థానంలో పోరాడతానని రెవెన్యూ డివిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బైరపట్ల చక్రధర్ హామీఇచ్చారు. మండలంలోని సోలిపూర్ భూవివాద బాధితులను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు అందె బీరన్నతో కలిసి ఆదివారం పరామర్శించి భరోసా కల్పించారు. ధరణిలో ఉన్న లొసుగులను భూస్వాములు ఆసరాగా చేసుకుని తాత, ముత్తాతల కాలంలో అమ్మిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఆర్థిక, అధికార బలంతో కురుమల భూమి జోలికి వస్తే సహించేది లేదని ముద్దసాని వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి పోషయ్యను హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు చొరవతీసుకుని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, కురుమలకు పట్టాలు ఇప్పించాలని కోరారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు చట్టపరిధిలో పనిచేయాలని , అక్రమార్కులకు కొమ్ముకాయొద్దని కోరారు. కురుమ కులస్తులు పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న చక్రధర్

మంత్రికి వినతి

జనగామ రూరల్: తరిగొప్పుల మండలంలోని సోలిపురం భూ వివాదంపై ఆదివారం ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను గౌడ సంఘాల నాయకులు, తాళ్లపల్లి పోచయ్య గౌడ్ లు ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గౌడ సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు బాలరాజు, గౌడ జన హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలికట్టె విజయ్‌కుమార్, గౌడ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, తాళ్లపల్లి పోచయ్య, కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపి, జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య, బైరగోని యాదగిరి ఉన్నారు.

మందహెచ్చు కళాకారుల ప్రదర్శనలు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్తకాలనీలో గొల్లకురుమల హక్కుదారులైన మంద హెచ్చుల కళాకారుల బృందం దేవతల చెక్క బొమ్మలతో ఆదివారం ప్రదర్శనలు ఇచ్చారు. యాదవులు కుల దేవతల పురాణాల పాత్రలను బొమ్మల రూపేణ ప్రదర్శనలు ఇచ్చి కళ్లకు కట్టేలా గంగాదేవి చరిత్ర తెలుపుతూ సంస్కృతి సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య యాదవ్, ఉపసర్పంచి తోటకూరి దశరథ, యాదవ సంఘం అధ్యక్షుడు తోటకూరి రామచందర్, నాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన ఇస్తున్న మంద హెచ్చు కళాకారులు

రామాయణ గేయ గానం



గానం చేస్తున్న కంభంపాటి బ్రదర్స్

కొడకండ్ల: మండలకేంద్రంలోని యోగలింగేశ్వర సహిత రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం రామాయణ గేయగానం చేపట్టారు. ఆలయ నిర్వాహకుడు, పండితుడు పాలకుర్తి గౌతం శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన కంభంపాటి బ్రదర్స్ రామాయణ గేయగానం ఆలపించారు. మార్కెట్ చైర్మన్ పేరం రాము, వెంకటనారాయణ, సోమేశ్వర శర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఇన్‌చార్జ్‌ను నియమించాలి



సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు

పాలకుర్తిటౌన్: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను కాపాడే నాయకుడిని వెంటనే నియమించాలని మాజీ టీపీసీసీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బాధ్యున్ని నియమించాలని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. జిల్లాకు సైతం అధ్యక్షుడిని ప్రకటించాలని అన్నారు. పాత కమిటీలు రద్దైన తరుణంలో మండలాల్లో నూతన పార్టీ కమిటీలు వేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను, ఆవేదనను అధిష్టానం గుర్తించాలన్నారు. కోడూరి మురళీధర్‌రెడ్డి, ఎండీ సలీం, రాజేందర్‌గౌడ్, గద్దం యాకసోమయ్య, కూస భాస్కర్‌రెడ్డి, పులి గణేష్, గోనె దామోదర్‌రెడ్డి, పరుశరాములు, పెనుగొండ రమేష్, సోంమల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

‘బలగం’ ప్రదర్శన

రఘునాథపల్లి: పల్లెల్లో బలగం సినిమా ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. కొందరు స్వచ్ఛందంగా ఊరందరి కోసం సినిమా ప్రదర్శిస్తుంటే.. ఇంకొన్ని చోట్ల విరాళాలు వసూలు చేసి గ్రామస్తులకు సినిమా చూపిస్తున్నారు. మండలంలోని ఫతేషాపూర్‌లో గ్రామానికి చెందిన కొందరు చందాలు వేసుకొని ఆదివారం రాత్రి బలగం సినిమా ప్రదర్శించారు. బలగం సినిమా ప్రదర్శనకు ఆర్థిక సాయం అందజేసిన వారిలో సర్పంచ్ హయతలి, ఎంపీటీసీ శాగ నాగరాజు, శివార్ల ఎలేందర్, వెంకటేష్, నరేష్, రఘుపతి, అంజిరెడ్డి, యామంకి శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, కృష్ణ, షబ్బీర్‌మియా, మల్లేష్, సుధాకర్, అజయ్, వీరోజి, రవీందర్, అఫ్జల్, చంద్రశేఖర్, నానాజీ, చింతకాయల శ్రీనివాస్, టైటాస్, మహేందర్‌జీ, సంపత్ తదితరులు ఉన్నారు. గామస్తులు పెద్ద సంఖ్యలో బలగం చిత్రాన్ని వీక్షించి నిర్వాహకులను అభినందించారు.

21 వార్డులో..

జనగామ రూరల్: పట్టణంలోని 21వ వార్డులో ఆదివారం హనుమాన్ గుడి వద్ద బీఆర్‌ఎస్ నాయకులు మామిడాల రాజు, ఉల్లెంగుల సందీప్ ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రదర్శించారు. వార్డు ప్రజలు పాల్గొన్నారు.



21వ వార్డులో బలగం సినిమా చూస్తున్న ప్రజలు



ఫతేషాపూర్‌లో..

మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట



గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఉప్పలయ్య

తరిగొప్పుల: మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని మత్స్య పారిశ్రామిక సంఘం తరిగొప్పుల గ్రామశాఖ అధ్యక్షుడు చిలువేరు ఉప్పలయ్య అన్నారు. తెలంగాణ మత్స్య పారిశ్రామిక శాఖ ఆధ్వర్యాన గుర్తింపు కార్డులను మండలకేంద్రంలోని మత్స్యకారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ మత్స్యకారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా తనవంతు కృషిచేస్తానని తెలిపారు. దండబోయిన రాములు, కలకుంట్ల పెద్దరాజు, సాంబరాజు, సుంకరి కనకరాజు, సుంకరి రవి, వెంకటేష్, పుప్పాల ఐలయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

గోఆధారిత వ్యవసాయం శ్రేయస్కరం

స్టేషన్‌ఘన్‌పూర్: గోఆధారిత వ్యవసాయం ఎంతో మేలని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్‌అగర్వాల్ అన్నారు. మండలంలోని తానేదార్‌పల్లిలో శివలింగం గోశాల సేవాసంఘం ఆధ్వర్యంలో పదిమంది రైతులకు ఉచితంగా లేగదూడల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. గోవుల ఆధారంగా వ్యవసాయం చేయడం ఎంతో శ్రేయస్కరమని, గోవు పేడ, గోమూత్రంతో సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవాలన్నారు. గోవు పేడ, మూత్రంతో తయారుచేసిన సేంద్రియ ఎరువుల వాడటం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుందని, భూసారం పెరుగుతుందని సూచించారు. రైతులందరూ గోఆధారిత వ్యవసాయం చేయడం ద్వారా ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపల్లి రాజేశ్వరరావు, దుర్గం రోజా, పవన్‌కుమార్, గ్రామ సర్పంచ్ గాదె చంద్రయ్య, శివలింగం గోశాల సేవాసంఘం కార్యదర్శి కరణ్, రమేష్ పాల్గొన్నారు.



లేగదూడలు పంపిణీ చేస్తున్న మహేష్‌అగర్వాల్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిల్పూరు: మండల కేంద్రంలో 1997–98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అధ్యక్షత వహించారు. సమ్మేళనం పేరుతో వృథా ఖర్చులు చేయకుండా రాత్రి 7.30కి గ్రామంలోని జీపీ వద్ద బలగం సినిమాను ప్రదర్శింపజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



చైర్మన్‌కు విరాళం అందజేస్తున్న దాత

బచ్చన్నపేట: బండనాగారంలో శాలివాహన సంఘం కులస్తులు నిర్మిస్తున్న శ్రీ రేణుకామాత ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇజ్జగిరి రాములు తెలిపారు. ఆదివారం ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు, పిన్నమ్మ పండుగను నిర్వహించారు. అలాగే దేవత లగ్న పత్రికను కూడా వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుడు ఇజ్జగిరి మహేందర్ స్నేహితుడు సాఫ్ట్‌వేర్ దేవినేని ప్రసాద్ రూ.51వేలు, యంగమని ప్రసాద్ రూ. 11వేలు, గ్రామస్తుడు చెన్నోజు రవీంద్రాచారి రూ.11 వేలను చందాగా అందించారని, అలాగే ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు సహకరించాలని కోరారు. ఇజ్జగిరి రామచంద్రు, బాలమల్లు, సిద్దులు, సత్తయ్య, దశరథ, మహేందర్, రమేష్, నారాయణ, కరుణాకర్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, యువకులు దాదాపు 20 మంది బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరారు. ఈటెల రాజేందర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఘన్‌పూర్‌లో సుభాష్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు, నిరంకుశ పాలనతో ప్రజలు విసుగుచెంది ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలు, యువత ప్రస్తుతం బీజేపీవైపు చూస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ విజయబావుటా ఎగురవేయడం ఖాయమన్నారు. బీజేపీలో చేరిన వారిలో ఎలగందుల అశోక్, కొలిపాక మహేందర్, బత్తిని సాంబరాజు, నాగరాజు, శ్రీకాంత్, శివప్రసాద్, కేశోజు శివ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇనుగాల కార్తీక్‌రెడ్డి, తాళ్లపెల్లి కిషోర్, ఒగ్గు సాంబరాజు, బల్ల రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు, యువకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



దేవరుప్పుల: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు



చిల్పూరు: సంతాపం తెలుపుతున్న సర్పంచ్ తదితరులు

దేవరుప్పుల: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రెడ్డిరాజుల రాములు కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. గ్రామ పార్టీ కార్యదర్శి భూక్య మల్లేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, సీనియర్ నాయకులు గోలి కృష్ణారెడ్డి, నడిదె చెల్మారెడ్డి, రెడ్డిరాజుల రమేష్, ఎల్లప్ప, వల్లపు రవి, ఉప్పుల ప్రకాష్ పాల్గొన్నారు

లింగంపల్లిలో...

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కంకటి శ్రీనివాస్ ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కంకటి రవీందర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ కంకటి రవి, ఉప సర్పంచ్ కంకటి రాజన్న, రచ్చ రవీందర్, ఆకోజు పున్నం చందర్, కండ్లకోలు బాల రాజు, కొయ్యడ సత్తయ్య, రవీంద్రచారి, రజనీకాంత్, ఆవుల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

కేసిరెడ్డిపల్లిలో..

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మల్లవరం సత్యనారాయణ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం మృతుడి దశదిన ఖర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలి కృష్ణ, పురుషోత్తమ్ రెడ్డి, గంగం నర్సింహ్మారెడ్డి, ఇమ్మడి మధుసూదన్‌రెడ్డి, చింతల సిద్దారెడ్డి, దాసరి క్రాంతి కుమార్ నాయకులు ఉన్నారు.

కృష్ణాజీగూడెంలో..

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాదం సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శనివారం రాత్రి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ బొల్లేపల్లి కృష్ణ కుటంబ సభ్యలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. తిరుపతి, రవి, మధు, యాదగిరి, ఐలయ్య, రాజయ్య, గుర్రం రాములు, సాదం రాజు తదితరులు ఉన్నారు.



బచ్చన్నపేట: పరామర్శిస్తున్న ప్రతాప్‌రెడ్డి

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని ఖిలాషాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు బండమీది వెంకన్న రోజువారిగా తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. సహచర గీత కార్మికులు గుర్తించి వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్యగౌడ్ సంఘం నాయకులతో కలిసి ఆస్పత్రికి వెళ్లి వెంకన్నను పరామర్శించారు. ప్రభుత్వం బాధిత గీత కార్మికుడికి మెరుగైన వైద్యం అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు. సర్పంచ్ ముప్పిడి శ్రీదర్, బాల్నె రాజయ్య, నాసగోని పరుశరాములు, బండమీది కుమారస్వామి, గద్దం అంజయ్య, మీసాల వీరన్న, నాగేష్ ఉన్నారు.